క్లుప్తంగా

మానసిక ఉల్లాసానికి క్రీడలు



నిజామాబాద్‌నాగారం: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. కెనరా బ్యాంకు నిజామాబాద్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం ఉద్యోగులకు నాగారంలోని రాజారం స్టేడియం క్రీడా పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. ఉద్యోగులు క్రమశిక్షణ, నిబద్ధత కలిగి ఉండలన్నారు. ఆరు జిల్లాల నుంచి విచ్చేసి, గెలుపొందిన క్రీడాకారులను అభినందించి పతకాలతో సన్మానించారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి



నిజామాబాద్‌అర్బన్: నిబంధనలకు విరుద్ధంగా సెలవుల్లో పాఠశాల కొనసాగిస్తున్న శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, గుర్తింపు రద్దు చేయాలని టీవీయూవీ, టీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వినాయక్‌నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలను బంద్ చేయించారు. సంఘ నాయకులు రమావత్ లాల్‌సింగ్, జైత్రాం రాథోడ్, మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మంచిప్పలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో శనివారం తెలంగాణ తల్లి విగ్రహాన్ని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కాగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు అక్కడికి చేరుకుని ఎలాంటి సమాచారం లేకుండా విగ్రహాన్ని ఆవిష్కరించడంపై ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిసింది.

కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

సుభాష్‌నగర్: రాష్ట్రంలో వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాల ఉత్తర్వుల జీవో జారీ చేసినా.. నియామకాలు చేపట్టలేదని, వెంటనే చేపట్టాలని ఆప్ జిల్లా అధ్యక్షుడు సమీర్ అహ్మద్ ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. రాష్ట్వ్యాప్తంగా 61 ఏళ్లపైబడిన వీఆర్ఏల వారసులు 3797 మంది ఉన్నారని, వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి జీవో ప్రకారం కారుణ్య నియామకాలు చేపట్టి, ఆయా కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ నుంచి మొక్కలు అందజేశారు. లక్ష్యం మేరకు పూలు, ఇతర మొక్కలు పంపిణీ చేశారు.

ఆలయంలో అభివృద్ధి పనులు



సిరికొండ: మండలంలోని తూంపల్లి ఎదురు కొండ వెంకటేశ్వరాలయంలో శనివారం అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామానికి చెందిన పలువురు దోహ ఖత్తార్‌లో ఉంటుండగా.. గ్రామంలోని ఆలయ అభివృద్ధి కోసం ఇటీవల రూ.4లక్షలను విరాళంగా అందజేశారు. ఆ నిధులతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పనులను చేయిస్తున్నారు.

గుంతల రోడ్లు.. తప్పని పాట్లు


- గూపన్‌పల్లిలో నాణ్యత లోపంతో రహదారుల నిర్మాణం
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



గూపన్‌పల్లి గ్రామంలో కంకరతేలిన సీసీ రోడ్డు



గ్రామంలోని అంతర్గత రోడ్లపై నిలిచిన వర్షపు నీరు



నిజామాబాద్ రూరల్: మండలంలోని మూడో డివిజన్ గూపన్‌పల్లిలో రోడ్లు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ప్రధాన సీసీ రోడ్డు పూర్తిగా కంకరతేలింది. అలాగే రోడ్లపై గుంతలు ఏర్పడటంతో వర్షాపు నీరు గుంతల్లో నిలిచిఉంటుంది. దీంతో వాహనదారులు గుంతలను గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. గూపన్‌పల్లి స్వాగతతోరణం నుంచి గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు నిర్మించారు. ఆ కల్వర్టుపై పూర్తిగా కంకరతేలింది. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే రోడ్లు అధ్వానంగా మారాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గూపన్‌పల్లిలో అంతర్గత రోడ్లలో నీరు నిలిచి దోమలకు ఆవాసలుగా మారుతున్నాయి. అలాగే రోడ్ల పక్కనే చెత్తాచెదారం పేరుకుపోవడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

గూపన్‌పల్లి గ్రామంలో పరిసరాల శుభ్రత కోసం అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. గ్రామంలోని సీసీ రోడ్లపై వర్షపు నీరు నిలిచి, దోమలకు ఆవాసాలు మారుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలోని రోడ్లకు మరమ్మతులు చేయించాలి. – లక్ష్మణ్, గూపన్‌పల్లి

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట



కప్పతల్లి ఆడుతున్న గ్రామస్తులు

సిరికొండ: వర్షాలు కురవాలని తూంపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం కప్పతల్లి ఆట ఆడారు. కర్రకు కప్పను కట్టి ఆ కర్రను మోస్తున్న వారిని ఇంటింటికి తిప్పుతూ వారిపై నీళ్లు పోస్తే వర్షాలు పడతాయని గ్రామాల్లో ప్రజలు భావిస్తుంటారు. ఈమేరకు వీడీసీ ఆధ్వర్యంలో కప్పతల్లి ఆట ఆడారు. వీడీసీ సభ్యులు లక్ష్మణ్‌గౌడ్, బాలకిషన్, దేవయ్య,మోహన్, రాజేశ్వర్, మహేందర్, మోహన్, నాని తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో ప్రత్యేక పూజలు

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని కోరుతూ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్ధపాశం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఉపసర్పంచ్‌లు జక్కం బాల్‌కిషన్, కాట్‌పల్లి నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గడ్డం గంగారెడ్డి, అర్గుల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, కారోబార్ గంగాధర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లిలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

పైప్‌లైన్‌కు మరమ్మతులు

- జలాల్‌పూర్– మోర్తాడ్ పంప్‌హౌజ్ పైప్‌లైన్ లీకేజీ
- వారంపాటు వృథాగా పోయిన నీరు
- ఎట్టకేలకు నివారణ చర్యలు చేపట్టిన అధికారులు

మోర్తాడ్: జలాల్‌పూర్ నుంచి మోర్తాడ్‌లోని పంప్‌హౌజ్‌కు నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడింది. సుమారు వారంక్రితం లీకేజీ ఏర్పడగా పైప్‌లైన్ నుంచి నీరు వృథాగా పోతుంది. ఈక్రమంలో శనివారం సంబంధిత అధికారులు పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టారు. ఈ పంప్‌హౌజ్ నిండితేనే ఇక్కడి నుంచి మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల తదితర మండలాల్లోని గ్రామాలకు నీరు సరఫరా అవుతుంది. ప్రధాన పైప్‌లైన్‌కు లీకేజీలు ఏర్పడటం సాధారణమే అని సిబ్బంది చెబుతున్నారు.పైప్‌లైన్‌లు వేసే సమయంలోనే జాగ్రత్తలు తీసుకోకపోవడంతో తరుచూ లీకేజీలు ఏర్పడి నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. నీటి సరఫరా నిలపివేద్దాం అంటే జలాల్‌పూర్ వద్ద శుద్ధి చేసిన జలాలు ఆపడం సాధ్యం కాదు. అలాగే సరఫరా చేస్తే మాత్రం లీకేజీ వల్ల నీరు వృథాగా పోవడం జరుగుతుంది. లీకేజీ బయట పడిన వెంటనే మరమ్మతులు చేసి ఉంటే నీటి వృథాను అరికట్టేవారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లీకేజీలపై అధికారులు వెంటవెంటనే స్పందిస్తూ పైప్‌లైన్‌లకు మరమ్మతులు చేపట్టి, నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



పైప్‌లైన్ లీకేజీ వద్ద మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి



మాట్లాడుతున్న ఏఐఎస్ఏ నాయకులు

నిజామాబాద్‌నాగారం: నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, తెలంగాణ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసెన్‌జిత్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 15న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసనలకు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయలన్నారు. పాలిగంజ్ ఎమ్మెల్యే సందీప్ సౌరవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐసాను బలోపేతం చేయాలన్నారు. రెండు రోజులుగా జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర సదస్సు రాష్ట్ర ప్రతినిధుల సమావేశాలు ముగిశాయన్నారు. సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, నాయకులు ఉదయ్ కిరణ్, కిరణ్ కుమార్, అల్లి సాగర్, జ్వాలా పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి



నిజామాబాద్‌నాగారం: ముదిరాజ్‌లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య అన్నారు. నగరంలోని ముదిరాజ్ భవన్‌లో శనివారం జిల్లా అధ్యక్షుడు మెతుకు శివ కుమార్ ఆధ్వర్యంలో 'వీ వాంట్ బీసీ ఏ' పోస్టర్లను ఆవిష్కరించారు. సత్తయ్య మాట్లాడుతూ.. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రకటించడంపై ధన్యవాదాలు తెలిపారు. సొసైటీకి ప్రతి సంవత్సరానికి రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 15 నుంచి 27వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారుల ద్వారా సీఎంకు వినతి పత్రాలు సమర్పించడానికి నిర్ణయించామని తెలిపారు. అంబం బలరాజ్, రవిరాజ్, శ్రీనివాస్, సతీష్, రఘురామ్, భూమయ్య, టుబష్, కృష్ణ, నడిపి సాయి, చిన్న పాల్గొన్నారు.

పీవోడబ్ల్యూ గ్రామ కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న సంఘ సభ్యులు

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో శనివారం ప్రగతిశీల మహిళ సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మందపురం సత్తెవ్వ, ఉపాధ్యక్షురాలిగా నిమ్మరాజుల సాయమ్మ, ప్రధాన కార్యదర్శిగా మందపురం వినోద, సహాయ కార్యదర్శిగా వరలక్ష్మీ, కోశాధికారిగా మల్కి రామలత, సభ్యులుగా కుమ్మరి సుమలత, నిమ్మరాజుల లాస్య, నీరటి విజయ, మోత్కురి లావణ్య, నర్సవ్వ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి మహిళ సంఘం తోడ్పడుతుందన్నారు. ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్, చిన్న గంగాధర్, నర్సాగౌడ్, సంజీవ్, కృష్ణ, మోహన్ పాల్గొన్నారు.

వసతిగృహాల పరిశీలన



కోటగిరి (రుద్రూర్): కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాలను శనివారం మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్దన్ ఆధ్వర్యంలో సిబ్బంది సందర్శించారు. హాస్టళ్ల పరిసరాలు పరిశీలించారు. దోమలు ఉత్పన్నమయ్యే లార్వా వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సూత్రలు వివరించారు. హాస్టల్ వెల్ఫేర్ అధికారులు నరహరి, కల్పలత, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీదేవి, సంగీత, స్వప్న పాల్గొన్నారు.

నీటి నిల్వ లేకుండా చూడాలి



నిలువ ఉన్న నీటిని తొలగిస్తున్న సిబ్బంది

ఆర్మూర్‌టౌన్: ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో, ఇంట్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్య, మున్సిపల్ సిబ్బంది ఇంటింటా అవగాహన కల్పిస్తున్నారు. పట్టణంలోని ప్రిప్రి గల్లీలో శనివారం డెంగీ మాసోత్సవాల్లో భాగంగా ఇంటింటా తిరుగుతూ సీజన్ వ్యాధులపై అవగాహన కలిపించారు. దోమ కాటుతో డెంగీ, మలేరియ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయని, జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల దరిచేరవని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శాంత, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, అనురాధ, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ నాయకపోడు సంగెం ముత్యం ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో శనివారం బాధితుడికి ఆదివాసీ నాయకపోడు సంఘ సభ్యులు, ఉద్యోగులు రూ.21,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షుడు రాంచందర్, సాయన్న, గంగాధర్, రాజేశ్వర్, రాజేశ్వర్ పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంతోపాటు, మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించారు. పలు బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. ముత్యంరెడ్డి, జైడి రవి, విజయ్, ముత్తెన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

బాల్కొండ: మండల కేంద్రంలో కృష్ణవేణి విద్యాసంస్థల ఉపాధ్యాయులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కృష్ణవేణి విద్యాసంస్థల చైర్మన్ రాజు సంగని కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. ఉపాధ్యాయ వృతి పవిత్రమైనదన్నారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, డైరెక్టర్లు ఉన్నారు.

పరిసరాల శుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత



బోధన్/బోధన్‌రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని సాలూర అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ) అభివృద్ధి కమిటీ చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. సాలూరలోని విజ్ఞాన కేంద్రం పరిసరాల్లో శనివారం కేంద్రం ప్రతినిధులు, గ్రామపెద్దలు శ్రమదానం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజన్ వ్యాధులు రాకుండా ప్రజలు పరిసరాల శుభ్రత కోసం కృషి చేయలన్నారు. కార్యదర్శి లక్ష్మన్, ప్రతినిధులు పాండు, గంగారాం పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం



బోధన్/బోధన్‌రూరల్: బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామానికి చెందిన సంజీవన్ నేత్రాలయ ఫౌండర్ అశోక్ సూర్యవంశీ వైద్యరత్న అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి కళాక్షేత్రంలో శనివారం తెలంగాణ ప్రభుత్వ భాష, సంస్కృతిక శాఖ సహకారంతో కురుగంటి కళాక్షేత్రం వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అవార్డు అందజేశారు. అశోక్ సూర్యవంశీ మట్లాడుతూ.. సంజీవన్ నేత్రాలయ ద్వారా ప్రజలకు మరింత సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

'మా పల్లె' క్షేత్ర పర్యటన



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు శనివారం నర్సింగ్‌పల్లిలో గల 'మాపల్లె' క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఈసందర్భంగా విద్యార్థులు మా పల్లెలో వరి నాట్లు, చెరుకు సాగును ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే అరటి పండ్లలో రకాలను పరిశీలించారు. అంతకుముందు వెంకటేశ్వర స్వామి ఆలయాని సందర్శించుకున్నారు. ప్రిన్సిపల్ మహమ్మద్ మీన్హాజ్, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్టీ గర్ల్స్ హాస్టల్ నిర్మించాలి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఎస్టీ బాలికల వసతి గృహం నిర్మాణం చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ అన్నారు. పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎస్టీ విద్యార్థినులకు ప్రత్యేక వసతిగృహం లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత కలిగిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలను ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సందర్శించి సమస్యలను పరిష్కరించాలన్నారు.నాయకులు మహేష్, శ్రావణ్ ఉన్నారు.

ఆధ్యాత్మికం..

- వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిజామాబాద్‌నాగారం: ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో శనివారం సంస్థ ఆధ్వర్యంలో వారాహి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు భక్తితో అమ్మవారికి పూ జలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భజన నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు చిటిమిల్ల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి మద్దుకూరి సాయిబాబు, సంస్థ కార్యవర్గం మెటూరి వెంకటేశం, భాస్కర్, సంజీవ్, సంస్థ మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



రుద్రూర్: తమ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎండీఎం(మధ్యాహ్న భోజన ఏజెన్సీ) కార్మికులు కోరారు. ఈమేరకు శనివారం వారు కోటగిరిలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసి నాయకుడు విఠల్‌గౌడ్ మాట్లాడుతూ.. కార్మికులకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,600	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	67,895	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	75
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	80	100	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	75	గోబిపువ్వు	30	50
వంకాయ	10	10	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	75	చామగడ్డ	35	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	80	120	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భారతీయుడు-2 (తెలుగు)-9.00, 12.30, 4.00, 7.25, 10.50
స్క్రీన్-2	భారతీయుడు-2(తెలుగు) -10.00 కల్కి-2898 ఏడీ(తెలుగు) -1.30, 3.20, 7.00 కల్కి-2898 ఏడీ(తెలుగు) -6.45
స్క్రీన్-3	కల్కి-2898 ఏడీ(తెలుగు) -10.30, 1.30, 3.20, 07.00, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ (3డీ తెలుగు)- 11.00, 6.30 కల్కి-2898 ఏడీ(హిందీ)-2.45,10.15
స్క్రీన్-2	భారతీయుడు-2 (తెలుగు) - 11.15, 3.00, 6.45, 10.30
స్క్రీన్-3	కిల్(హిందీ) -12.15, 2.45, 9.00 భారతీయుడు - 2 (తెలుగు)- 5.15
స్క్రీన్ -4	సరఫరా (హిందీ) - 12.20, 3.40, 7.00, 10.20
దేవి	భారతీయుడు-2 (తెలుగు)
నటరాజ్	భారతీయుడు-2 (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)